# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 23 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 23, 2023

HYDERABAD

పేజీలు : 16
PAGES









శేరిలింగంపల్లి నియోజకవర్గంలో జరిగిన మంత్రి కేటీఆర్ రోడ్ షోకు భారీగా హాజరైన ప్రజలు

కాటేదాన్‌లో జరిగిన రోడ్ షోలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు



రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు భారీగా హాజరైన జనం



అల్విన్ కాలనీలో జరిగిన రోడ్ షోలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి తదితరులు


సెంటర్ స్ప్రెడ్‌లో..


# రజినీకి కనిపించిన అభివృద్ధి.. కాంగ్రెస్ గజినీలకు కనిపిస్తలేదు

- బీఆర్ఎస్ హయాంలోనే విశ్వనగరపు అడుగులు
- బలమైన నాయకత్వం.. స్థిరమైన ప్రభుత్వం..
- కరెంటు కటకటాలు.. తాగునీరు అవస్థలు లేవు
- సీఎం కేసీఆర్ పాలనలో పటిష్ఠంగా శాంతిభద్రతలు
- అంతర్జాతీయ కంపెనీలన్నీ శేరిలింగపల్లిలోనే..
- రాజేంద్రనగర్ మీదుగా 9 స్టాపులతో ఎయిర్‌పోర్టు మెట్రో
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో రోడ్ షో

**ఇటీవల చెన్నై సూపర్ స్టార్ రజినీకాంత్** శేరిలింగంపల్లిలోని గచ్చిబౌలిని చూసి ఇండియాలోనే ఉన్నానా? అమెరికాలో ఉన్నానా? అని ఆశ్చర్యపోయారు. ఇక్కడి ఫ్లైఓవర్లు, బిల్డింగ్‌లు, కట్టడాలు రజినీకాంత్‌కు కనిపించాయి.. కానీ కాంగ్రెస్ గజినీలకు కనిపించడం లేదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో రోడ్డు షో నిర్వహించి పలు కార్నర్ మీటింగ్‌లలో ఆయన ప్రసంగించారు. నగరంలో శాంతిభద్రతలు బాగుండాలంటే అది ఒక్క కేసీఆర్ పాలనతోనే సాధ్యమవుతుందని చెప్పారు. కరెంట్ కటకటలు, తాగునీరు అవస్థలు లేవని, నగరంలో ఇప్పటికే లక్ష డబుల్ బెడ్ రూంలు నిర్మించామని, త్వరలో మరో లక్ష ఇండ్లు నిర్మించి పేదలందరికీ అందిస్తామని పేర్కొన్నారు. అంతర్జాతీయ, జాతీయ కంపెనీల కార్యాలయాలన్నీ ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధి గురించే దేశం మొత్తం మాట్లాడుకుంటుందని అన్నారు. రాజేంద్రనగర్ మీదుగా శంషాబాద్‌కు 9 స్టాపులతో ఏర్పాటు చేసిన ఎయిర్‌పోర్టు మెట్రోకు టెండర్లు పూర్తయినట్లు చెప్పారు. ఒక్క కేసీఆర్‌ను ఓడించడానికి ఢిల్లీ నుంచి కాంగ్రెస్, బీజేపీల పెద్దోళ్లు గుంపులు గుంపులుగా వస్తున్నారని, సింహం ఎప్పుడూ సింగిల్‌గానే వస్తుందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి నిరంతరాయంగా కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థులనే గెలిపించాలని మంత్రి కేటీఆర్ కోరారు. **-సిటీబ్యూరో, నవంబర్ 22 (నమస్తే తెలంగాణ)**